# వైఎస్సార్ మరణం లేని మహనీయుడు

## పొంగులేటి కార్యాలయంలో వైఎస్ వర్ధంతి

**శామ్, సెప్టెంబర్02(కెరటం ప్రతినిధి)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమాలకు శ్రీకారం చుట్టింది కీర్తిశేషులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావు, ఆళ్ల మురళి కొనియాడారు. శనివారం కొత్తగూడెం లోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ నమ్మెకున్న వాళ్ల కోసం ఎంతవరకైనా వెళ్లే గొప్ప వ్యక్తిత్వం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిదనీ అన్నారు. అనుకున్నది సాధించడానికి ఎన్ని సవాళ్లనైనా ఎదుర్కొనే ధైర్యం ఆయన నైజం. ఆయన నవ్వుతూ ఉండేవాడనీ కార్యకర్తలను కూడా నవ్వుతూ ఉండమనేవారనీ అన్నారు. సంక్షేమలో ఎన్టీఆర్ మరిపించిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికె దక్కిందని అన్నారు. పేదల సంక్షేమం కోసం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, దళితుల కోసం, విద్యార్థుల కోసం అనేక రకమైన సంక్షేమ పథకాలు తీసుకొచ్చి మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్య రక్షణ కోసం 108 ,104 లాంటి సౌకర్యాలు కల్పించి ఆరోగ్య శ్రీ తో అనేకమంది పేదల గుండెల్లో దేవుడుగా నిలిచినటువంటి వైయస్సార్ మరణం తెలుగు రాష్ట్రాల ప్రజలకే కాకుండా యావత్ భారత కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని వారి మరణం పేద ప్రజలను కాంగ్రెస్ పార్టీని ఎంతో క్రుంగతీసిందన్నారు. తనలాంటి ఎందరికో రాయకీయ పునాదులు వేసిన నాయకుడు అంటూ మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డితో తన పాత అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు నాగా సీతారాములు. వైఎస్సార్ పార్టీ కార్యకర్తలను ఎంతగానో ప్రోత్సహించేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండ్ర నాగబాబు,మైనారిటీ నాయకులు ఖలీల్, లక్కినేని సాయి, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# అభివృద్ధి పనుల్లో అలసత్వం తగదు

- అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటా
- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- పాల్వంచ, కొత్తగూడెం మున్సిపాలిటీ అధికారులతో సమీక్ష

**శామ్, సెప్టెంబర్02(కెరటం ప్రతినిధి)**

అభివృద్ధి పనుల్లో అలసత్వం తగదని, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. పాల్వంచ, కొత్తగూడం మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు సంబంధించి జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని అధికారులను కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో కొత్తగూడెం కమిషనర్ రఘు, పాల్వంచ కమిషనర్ స్వామి, మున్సిపల్ డీఈలు రవి, మురళి, పాల్వంచ ఎలక్ట్రికల్ డిఈ నందయ్య, ఏడిఈ లక్ష్మణ్, ఏఈలు రాంబాబు, సాహితీ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ వనరులను కల్వకుంట్ల కుటుంబం


# దోచుకుంటోంది

- బీఆర్ఎస్ పాలనలో గల్లీకో బెల్ట్ షాపు తప్ప అభివృద్ధి లేదు
- సామాన్య కార్యకర్తను ప్రధానిని చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్‌దే
- రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తధ్యం
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, ఊకంటి
- కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ
- భారీ సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు



**శామ్, సెప్టెంబర్02(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ వనరులను కల్వకుంట్ల కుటుంబం దోచుకుంటోందని, బీఆర్ఎస్ పాలనలో గల్లీకో బెల్ట్ షాపు తప్ప అభివృద్ధి లేదని, సామాన్య కార్యకర్తను ప్రధానిని చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్‌దేనని, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తధ్యమని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర నాయకులు ఊకంటి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో గడప గడప కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాల్ రావు, తూము చౌదరి మాట్లాడుతూ తెలంగాణ వనరులను కల్వకుంట్ల కుటుంబం దోచుకుంటుంది అన్నారు. బీఆర్ఎస్ పాలనలో గల్లీకో బెల్ట్ షాపు తప్ప జరిగిన అభివృద్ధి ఏమి లేదన్నారు. ప్రస్తుతం హడావుడిగా మొదలు పెట్టిన అభివృద్ధి పనులన్నీ కమీషన్‌ల కోసం తీసుకున్నవని అన్నారు. సామాన్య కార్యకర్తను ప్రధాన మంత్రిని చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీ దేనని, గౌరవం దక్కాలి అన్న, ప్రజా సేవ చేయాలన్న కాంగ్రెస్ పార్టీ ఒక సరైన వేదిక అన్నారు. బిఆర్ఎస్ పాలనలో పేదలకు న్యాయం జరగడం లేదన్నారు. మనం కొట్లాడి తెచ్చుకున్న ఈ తెలంగాణ రాష్ట్రం కేవలం కేసీఆర్ కుటుంబనికి, కొత్తగూడెం నియోజకవర్గంలో వనమా కుటుంబ సభ్యులకు, వారి అనుచరులకు తప్ప పేదవాడికి లాభం ఏమి లేదన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తధ్యం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకకాలంలో 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, అర్హులందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు,పేదలకు ఇంటి నిర్మాణానికి ఆర్థిక చేయూత, మొదటి సంవత్సరమే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, చదువుకుంటున్న 18 సంవత్సరాల బాలికలకు ఉచిత స్కూటీ మరియు రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ లోని అంశాలను పూర్తిగా అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అయూబ్ ఖాన్, ప్రసాద్, చిమట నాగేశ్వరరావు, సతీష్, ఉదయ్ కుమార్, ఎండి గౌస్, శేఖర్, ఖలీల్, ఉమర్, 5 వార్డు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించండి

- ప్రజల ప్రయాణ కష్టాలపై రైల్వే శాఖ, ప్రభుత్వం స్పందించదా..?
- సింగరేణి, విజయవాడ రైలు సర్వీసులను తక్షణమే పునరుదరించాలి
- కేంద్రాన్ని నిలదీయాల్సిన ఎంపీలు, సిఎంలు మొద్దు నిద్ర పోతున్నారా..?
- రైల్వే శాఖకు వెయ్యి కోట్ల ఆదాయం ఇస్తున్న కొత్తగూడెం రైల్వే స్టేషన్లపై నిర్లక్ష్యం వీడాలి
- సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ఎదుట ధర్నా




**శామ్, సెప్టెంబర్02(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం, మణుగూరు స్టేషన్ల నుంచి రద్దు చేసిన నాలుగు రైల్వే సర్వీసులను తక్షణమే పునరుద్ధరించి ప్రజల ప్రయాణ కష్టాలు తీర్చాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. భద్రాచలం రోడ్, కొత్తగూడెం, మణుగూరు రైల్వే స్టేషన్ల నుంచి రద్దు చేసిన సింగరేణి, విజయవాడ, డోర్నకల్, కాజీపేట రైళ్ళను పునరుద్ధరించడంతోపాటు తిరుపతి, కొవ్వూరు రైల్వే సర్వీసులను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిదిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ రైళ్ల రద్దుతో సింగరేణి కార్మిక కుటుంబాలు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారవర్గాలు, సామాన్యులు, పేదలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. రైళ్లు రద్దు చేసి నెలలు గడుస్తున్నా పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని విమర్శించారు. రైళ్ల రద్దుపై ఈ ప్రాంత ఏంపీలు, ఎమ్మెల్యేలు గొంతు విప్పాలని డిమాండ్ చేశారు. రైళ్లను, రైల్వే స్టేషన్లను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టే విషయంలో దూకుడు ప్రదర్శిస్తున్న కేంద్రం వాటిని అభివృద్ధి చేయడంలో శద్దలేదన్నారు. కరోనా సాకుతో వందలాది రైల్వే సర్వీసులను రద్దు చేసి ఇప్పటికీ ఆ రద్దును కొనసాగిస్తుంటే ఇక్కడి ప్రజాప్రతినిధులకు చీమకుట్టినట్లయినా లేదని విమర్శించారు. కేంద్రంతో లాలూచి పడి, స్వప్రయోజనాల కోసం మోడీ ముందు మోకరిల్లుతున్నారే తప్ప ప్రజల కష్టాలను పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ.కె.సాబీర్ పాషా మాట్లాడుతూ కొత్తగూడెం, మణుగూరు రైల్వే స్టేషన్ల నుంచి సింగరేణి, విజయవాడ, ఖాజీపేట, డోర్నకల్ తదితర రైళ్ళను రద్దు చేసి నెలలు గడుస్తున్నప్పటికి ఎంపీలు, ఎమ్మెల్యేలు నోరుమెదపరెందుకని ప్రశ్నించారు. భద్రాచలం రోడ్ స్టేషన్ ద్వారా రైల్వే శాఖకు బొగ్గురవాణా, ప్రజారవాణా ద్వారా ఏడాదికి రూ. వెయ్యి కోట్లకుపైగా ఆదాయం సమకూరుతోందని, పెద్ద మొత్తంలో ఆదాయం దండుకుంటున్న రైల్వే శాఖ స్టేషన్ అభివృద్ధి, రైళ్ళ పునరుద్ధరణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. రైళ్ళను పునరుద్ధరించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం రైల్వే అధికారులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు కె.జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, గెద్దాడు నగేష్, గనిగండ్ల వీరస్వామి, భూక్య శ్రీనివాస్, ఎస్.కె.ఫహీమ్, నాయకులు మాచర్ల శ్రీనివాస్, చింతాల రాజు, పోగుల కోటేశ్వర్రావు, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, సందెబోయిన శ్రీనివాస్, అబ్బులు, విజయలక్ష్మి, షాహీన్, ఖయ్యూమ్, షమీమ్, బాగం మహేశ్వ ర్రావు, బత్తుల నాగరాజు, నర్సింహారావు, కత్తెర రవీందర్, కొచ్చెర్ల జోసఫ్, రాచర్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.










## దర్జాగా విద్యుత్ చౌర్యం

- మామూళ్లు తీసుకోని వదిలేస్తున్న సిబ్బంది
- ఇంటిదొంగల వల్ల భారీ నష్టం..?

**శామ్, సెప్టెంబర్02(కెరటం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విద్యుత్ చౌర్యం రోజురోజుకూ పెరిగిపోతుంది. దొరికితే దొంగ.. లేకుంటే దొర అనే చందంగా ఉంది ఎన్పీడీసీఎల్‌లో పరిస్థితి. విద్యుత్ చౌర్యాన్ని అరికట్టండి అని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అధికారులు మాత్రం పెడచెవిన పెడుతున్నారు. జిల్లా కేంద్రం కొత్తగూడెంలో అసలు విద్యుత్ చౌర్యంపై దాడులు చేసినా దాఖలాలు లేనే లేవంటే అతిశయోక్తికాదు. ఉన్నతాధికారులు విద్యుత్ చౌర్యం అరికట్టడంలో విఫలం అవుతుంటే క్షేత్రస్థాయి సిబ్బంది ఇదే అదునుగా ఇంటికి ఎంత కరెంట్ అయినా వాడుకోండి మాకు నెలకు రూ.300 ఇస్తే చాలాంటు ఈ విద్యుత్ చౌర్యం చేసే వాళ్ళ దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నట్టు వినికిడి. కొత్తగూడెం మున్సిపాలిటీ బాబుక్యాంప్, బర్మా క్యాంప్ పరిధిలో ఉన్న సింగరేణి క్వార్టర్స్‌లను ఆక్రమించుకుని ఉంటున్న వారి వద్ద క్షేత్రస్థాయి సిబ్బంది డబ్బులు వసూళ్లు చేస్తున్న విషయం తెలిసిన కూడా పై స్థాయి అధికారులు మౌనంగా ఉన్నారంటే ఇందులో వాళ్ళ పాత్ర కూడ ఉండే ఉంటుందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి నెలా డబ్బులు తీసుకోని రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా విద్యుత్ తీగలకు లింకులు తగిలించి విద్యుత్ సరఫరాను చేస్తున్నారని సమాచారం. డివిజన్లలో విద్యుత్ అధికారులు, సిబ్బంది తిరుగుతున్నా అక్కడ ఉన్న పరిస్థితిపై చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పనిచేస్తున్న సంస్థలో నష్టం వాటిల్లుతున్నా అధికారులు విద్యుత్ చౌర్యంపై దృష్టి సారించకపోవడం పలు అనుమానాలు వస్తున్నాయి.

# ఓటమి ఎరుగని మహానేత
# వైఎస్సార్

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉచిత విద్యుత్ అందించిన యోధుడు
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
- పార్టీ కార్యాలయంలో దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి
- చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించిన ఎడవల్లి, రాయల



**శామ్, సెప్టెంబర్02(కెరటం ప్రతినిధి)**

ఓటమిఎరుగని మహానేత వైఎస్సార్ అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉచిత విద్యుత్ అందించిన యోధుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తి నందు గల జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అధ్వర్యంలో దివంగతనేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటంకి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ వైఎస్సార్ 1978లో తొలసారిగా పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శాసనసభలో అడుగుపెట్టి మొత్తం 6సార్లు పులివెందుల నుంచి ఎన్నిక కాగా, 4సార్లు కడప నియోజకవర్గం నుంచి పార్లమెంటులో అడుగుపెట్టాడని గుర్తు చేశారు. ఆయన పోటీ చేసిన ప్రతి ఎన్నికలోనూ విజయం సాధించారన్నారు. ఓటమిఎరుగని మహా యోధుడు వైఎస్సార్ అని, 1978లో జరిగిన తొలి ఎన్నికల్లో గెలిచిన వెంటనే మంత్రి పదవి పొందాడని, ఆ తరువాత వెనువెంటనే. ముగ్గురు ముఖ్యమంత్రులు మారినను ఆ మూడు మంత్రి మండళ్లలో స్థానం సంపాదించాడన్నారు. 1999లో మళ్లీ శాసనసభకు ఎన్నికై ప్రతిపక్షనేతగా ఉంటూ తదుపరి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు వ్యూహం రచించి 2003లో మండువేసవిలో 1460 కిలోమీటర్లు సాగిన పాదయాత్ర వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ప్రచారం అతని విజయానికి బాటలు పరచిందన్నారు. 2004 ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గం నుంచి 40వేలకు పైగా మెజారిటీ విజయం సాధించడమే కాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు పొందటంతో ముఖ్యమంత్రి పీఠం రాజశేఖర్ రెడ్డికి దక్కిందన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్యుత్ ఫైల్ మీద సంతకం చేసిన నాయకుడు వైఎస్సార్ అని, అదే విధంగా ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్యశ్రీ, 108, 104, పోడుభుముల పట్టాలు, ఫీజ్ రియంబర్స్‌మెంట్, రెండు రూపాయలకు కిలో బియ్యం ఇలా అనేక సంక్షమ పథకాలు ప్రజలకు అందించి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు వైఎస్సార్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్యా, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, ఐఎన్‌టియూసీ జిల్లా అద్యక్షులు జెలిల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, కొత్తగూడెం పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి రాజా, చుంచుపల్లి మండల బీసీ సెల్ అద్యక్షులు సిరంగి శ్రీనివాస్, చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, పట్టణ మైనార్టీ నాయకులు అక్బర్, పాల్వంచ పట్టణ బీసీ సెల్ అద్యక్షులు చారి, సీనియర్ నాయకులు సుబ్బా రెడ్డి, చంద్రగిరి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ఏలూరి రాజేష్ కుమార్
# జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ

**శామ్, సెప్టెంబర్02(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తి నందు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజేష్ కేక్ కట్ చేసినఅనంతరం నాయకులు అందరూ అతనికి తీనిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజేష్‌కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ రాజేష్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యాలతో ఆయువు ఆరోగ్యాలతో సిరి సంపదలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, కాంగ్రెస్ పార్టీలో మరెన్నో పదవులు అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్యా, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, ఐఎన్‌టియూసీ నాయకులు జెలిల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, కొత్తగూడెం పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు రాజా, చుంచుపల్లి బీసీ సెల్ అధ్యక్షులు సిరంగి శ్రీనివాస్, చుంచుపల్లి యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, మైనార్టీ పట్టణ నాయకులు అక్బర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుబ్బా రెడ్డి, పాల్వంచ పట్టణ బీసీ సెల్ అద్యక్షులు చారి, కొమరయ్య, చంద్రగిరి సత్యనారాయణ, అనిల్, రమేష్, సాయి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ రోడ్డు ఆక్రమణ

- అడ్డుకున్న సెక్రటరీపై బండబూతులతో విరుచుకుపడ్డ కబ్జాదారుడు
- పోలీస్‌లకు ఫిర్యాదు చేసిన పంచాయతి సెక్రటరీ

**శామ్, సెప్టెంబర్02(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి జిల్లా లక్ష్మిదేవిపల్లి మండలం శ్రీనగర్ పంచాయతీలో ఓ బడా ఆసామి ఏకంగా రోడ్డునే కబ్జా చేసాడు. విషయం తెలుసుకుని ఇది తప్పు అన్నందుకు పంచాయతీ సెక్రటరీ పై తిట్ల దండకం అందుకున్నాడు. రాయలేని బూతులు తిడుతూ ఇక్కడ నేను చెప్పిందే చట్టం రాసిందే రాజ్యాంగం నువ్వు చెబితే నేను వినాలా అంటూ తన డాబుసరి చూపించాడు. దీనికి సంబందించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కేంద్రం కొత్తగూడెం ఇటీవల కాలంలో స్థలాల కబ్జాలకు, రోడ్ల ఆక్రమణకు వేదికగా మారింది. అధికార పార్టీ ప్రజాప్రతినిధుల అండతో కొందరు, డబ్బు ఉందనే అహకారంతో మరికొందరు కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారు. కళ్లముందే యథేచ్ఛగా కబ్జాల పర్వం కొనసాగుతున్నా కొందరు అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తుంటే, కొందరు నిజాయితీ గల అధికారులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. తమకు అందాల్సింది అందితే చాలన్నట్లుగా





జిల్లా స్థాయి అధికారులు గమ్మున ఉండటం వల్లే ఇలాంటి భూకబ్జాలు పెరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. తన పాత ఇంటిని కూల్చివేసి పంచాయతీ నుండి ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా భవనం నిర్మిస్తున్న ఓ బడాబాబు ఏకంగా శ్రీనగర్ పంచాయతీ రోడ్డు స్థలాన్ని కబ్జా చేసి అక్కడ భవనాన్ని నిర్మిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి పాషా ఈ విషయమై సదరు నిర్మాణ దారులకు నోటీసులు ఇచ్చారు. అయిన వాళ్ళు తమ పద్ధతి మార్చుకోకుండా నిర్మాణం చేస్తుండంతో మరోసారి నిర్మాణదారులకు పంచాయతీ రోడ్డు ఆక్రమించి చేస్తున్న పనులు ఆపాలని తెలిపారు. అంతే నన్నే ఎదిరించి మాట్లాడతావా అంటూ అగ్గి మీద గుగ్గిలం అయిన నిర్మాణదారుడు విధి నిర్వహణలో ఉన్న పంచాయతీ సెక్రటరీపై బూతులు తిడుతూ విరుచుకుపడ్డాడు. ఇదే విషయమై పంచాయతీ కార్యదర్శి లక్ష్మిదేవి పల్లి పోలీస్ స్టేషన్ లో నిర్మాణదారుడిపై ఫిర్యాదు చేసాడు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన సదస్సులు

- ఈ నెలల 8 వరకు గ్రామ పంచాయతీల వారిగా ఏర్పాటు
- రోజువారీ మూడు గ్రామ పంచాయతీల చొప్పున అవగాహన సదస్సు ఏర్పాటు
- మండలంలోని అన్ని పంచాయతీల్లో నిర్వహించేందుకు సన్నాహాలు
- గ్రామస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ
- మొదటి రోజు కార్యక్రమానికి విశేష స్పందన

**శామ్, సెప్టెంబర్02(కెరటం ప్రతినిధి)**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, ఈ నెలల 8 వరకు గ్రామపంచాయతీల వారిగా ఏర్పాటు చేస్తున్నామని, రోజువారీ మూడు గ్రామ పంచాయతీల చొప్పున అవగాహన సదస్సు ఏర్పాటు చేపట్టామని, మండలంలోని అన్ని పంచాయతీల్లో నిర్వహించేందుకు సన్నాహాలు చేశామని, గ్రామస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ తెలిపారు. భారత ఎన్నికల ఓటింగ్ సంఘం వారి ఆదేశానుసారం శనివారం నుండి చుంచుపల్లి మండలంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై కంట్రోల్ యూనిట్ బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాడ్‌లపై అవగాహన కార్యక్రమాలు ప్రారంభించారు. దీనిలో భాగంగా మొదటి రోజు నందా తండా, చుంచుపల్లి తండా, విద్యానగర్ కాలనీ మొదలగు గ్రామపంచాయతీలలో ఓటింగ్ వేయు విధానం, ఓటింగ్ వేసిన తర్వాత వివి పాడ్ల ద్వారా వచ్చు రసీదులు మొదలగు అంశాలపై నేటి నుండి మొదలుకొని ఎనిమిదో తారీకు వరకు చుంచుపల్లి మండలంలోని 18 పంచాయతీలలో రోజువారీ మూడు గ్రామ పంచాయతీల చొప్పున అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. కావున ఇట్టి అవకాశాన్ని గ్రామస్తులు ఉపయోగించుకోవలసిందిగా కోరడమైనది. ఓటింగ్ యంత్రాలలో మనం వేసే ఓటు ఓటు వేసిన తర్వాత మనం వేసిన ఓటు కరెక్ట్ గుర్తుకి ఓటు పడినదా లేదా అన్న అంశాలపై క్షుణ్ణంగా వివరించడం జరుగుతుంది. కావున ఇట్టి అవగాహన సదస్సుకు గ్రామస్తులు విరివిగా హాజరై ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఓటింగ్ వేసే విధానాన్ని



పరిశీలించి, ప్రతి ఒక్కరికి ఐదు ఓట్ల చొప్పున ఓటు వేసే విధానాన్ని ప్రాక్టీస్ చేయించి వారి ఓటు ఏ విధంగా పడుతున్నది. వారు నిర్ణయించుకున్న గుర్తుకు ఓటు పడుతున్నదా లేదా వంటి అంశాలపై వారికి రసీదులను క్షుణ్ణంగా అవగాహన ఇవ్వడం జరుగుతుంది కావున ఇట్టి అవకాశాన్ని అన్ని గ్రామ పంచాయతీలలో ఎనిమిదో తారీకు వరకు ఏర్పాటు చేయడం కావున ప్రజలు విరివిగా పాల్గొని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల అవగాహన సదస్సును గ్రామస్తులు ఉపయోగించుకోగలరని కోరడమైనది. నేడు విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ నందు నిర్వహించిన ఓటింగ్ యంత్రాల సదస్సు కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుంచి జూనియర్ అసిస్టెంట్ రఫీ బేగం, కార్యాలయం సిబ్బంది ఆనంద్, విద్యానగర్ గ్రామపంచాయతీ కోఆప్షన్ నెంబర్ వాసిరెడ్డి మురళి, మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినారు. తరువాత గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు అందరూ కూడా ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటింగ్ వేసి ఓటింగ్ యంత్రాల పనితీరుని పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్లు కిషోర్, సురేష్, అమర్, రామకృష్ణ, బోసు, జూనియర్ సహాయకులు రవికుమార్, పంచాయతీ కార్యదర్శి బొంతు బాబురావు మొదలగువారు విరివిగా పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.



# మండలంలో ఆర్డీవో విస్తృత పర్యటన

**శామ్, సెప్టెంబర్02(కెరటం ప్రతినిధి)**

ఓటర్స్ దినోత్సవం సందర్భంగా 31వ సెక్టార్ నందు మొత్తం 9 పోలింగ్ బూతులను రెవెన్యూ డివిజనల్ ధికారిని శిరీష పర్యటించి, పోలింగ్ బూతులను తనిఖీ చేసి ఫామ్ 6, 7 ,8 కొరకు వస్తున్నటువంటి దరఖాస్తులను, సంబంధిత బూత్ లెవెల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రామవరంలోని పోలింగ్ బూత్‌లు, 3 ఇంక్లైన్ , 4 ఇంక్లైన్, పెనగడపలోని 3 పోలింగ్ బూత్‌లను, మొత్తం 9 పోలింగ్ బూత్‌లను సందర్శించి తనిఖీ నిర్వహించి బూత్ లెవెల్ అధికారులకు తగు సూచనలు జారీ చేయనైనది. పెనగడప గ్రామ పంచాయతీ నందు పోలింగ్ బూత్ ల తనిఖీ అనంతరం గ్రామంలోని గృహలక్ష్మి పథకం కొరకు దరఖాస్తు చేసుకున్న నాన్ ఎస్టీలకు సంబంధించిన దరఖాస్తుదారుల గృహాలను సందర్శించి, వారి దరఖాస్తులను



క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు జారీ చేసినారు. వీరి వెంట ఇట్టి కార్యక్రమంలో ఎంపీఓ గుంటి సత్యనారాయణ, చుంచుపల్లి మండల ఉప తహసీల్దార్ తిరుమల, చుంచుపల్లి మండల కార్యాలయ జూనియర్ సహాయకులు హనుమంతు, హనుమంత రావు, పాష, బూత్ లెవెల్ అధికారులు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులు హనుమంతు, మరియు పంచాయతీ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.



## ఫిల్టర్ బెడ్లను పరిశీలించిన సివిల్ ఏజిఎం

**పలు సమస్యలపై చర్చించిన ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్**

**శామ్, సెప్టెంబర్02(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులకి సంబంధించి సమస్యలపై 2,3 ఇంక్లైన్ ఫిల్టర్ బెడ్లను సందర్శించిన సివిల్ ఏజిఎం రామకృష్ణ, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ పాల్గొని, వాటర్ పొజిషన్, పంపుల పొజిషన్, మ్యాన్ పవర్, ఉద్యోగులకు సంబంధించిన విషయాల మీద సివిల్ ఫిట్ సెక్రటరీ ద్వారా తెలుసుకొని సమస్యలపై చర్చించారు. అనంతరం రామవరం, త్రీ ఇంక్లైన్ ఏరియాలకు సరిపడా వాటర్ సప్లై అవుతుందా అని అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజులలో వాటర్ సమస్య రాకుండా చూసే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని సివిల్ ఎజియంతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్లు అచ్యుతరామయ్య, రాజారాం, మర్రి శ్రీనివాస్, ఫిట్ కార్యదర్శి శనిగరపు కుమార్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, రహీం, చిట్టిబాబు, జగదీష్, ప్రదీప్, ఏడుకొండలు, భాను కమల్, ముత్తయ్య కపిరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతికూలతలను అవకాశాలుగా మార్చుకోవాలి

**హైదరాబాద్, సెప్టెంబర్02(కెరటం ప్రతినిధి)**

ప్రతికూలతలను అవకాశాలుగా మార్చుకోవాలని బీఎన్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టాక్ షోలో వక్తలు ఉద్ఘాటించారు. చిన్న, మధ్య తరహా పారిశ్రామికవేత్తల కోసం 'సెలబ్రేటింగ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, ది జాయ్‌రైడ్ ఆఫ్ రోలర్ కోస్టర్' అనే టాక్ షోను బీఎన్ఐ (బిజినెస్ నెట్‌వర్క్ ఇంటర్నేషనల్) ఆధ్వర్యంలో హైదరాబాదులోని పార్క్ హయత్‌లో గురువారం నిర్వహించారు. ఈ టాక్ షోలో పవర్ ప్యాక్డ్ ప్యానల్ సభ్యులు నీమాన్ వ్యవస్థాపకుడు అమర్ ప్రీత్ సింగ్, సెంట్రల్ హెడ్




ఇన్ఫోసిస్ (హైదరాబాద్ సెజ్) మనీషా సబూ, టీ హబ్ (రిటైర్డ్.), చీఫ్ డెలివరీ ఆఫీసర్ డబ్ల్యుజీ సీడీఆర్ ఏ అనిష్, బీఎన్ఐ హైదరాబాదు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా, వేణుగోపాలరావు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ షోకి మోడరేటర్గా ఎంఎస్ఎంఈ ప్రమోషనల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్, అలంకృత రిసార్ట్, కన్వెన్షన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆదిత్య దీనదయాళ్ వ్యవహరించారు. ప్యానల్ సభ్యులు చిన్న, మధ్య తరహా పారిశ్రామిక వేత్తలకు ఎన్నో విలువైన సూచనలు చేశారు. సవాళ్లను ఎలా అధిగమించాలి, వ్యాపారంలో ముందుకు ఎలా వెళ్లాలో తెలిపారు. అనిశ్చిత పరిస్థితులను అంచనా వేయడం తదితర అంశాలను వివరించారు.